పేద, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం డా. వైఎస్సార్

శ్రీ వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

విశాఖపట్నం, జననేత న్యూస్: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని శ్రీ వేమన సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గొరుసు మహేశ్వరరెడ్డి, సత్తి నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ దరి శ్రీ వేమన సంక్షేమ సంఘం ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ యావత్ ప్రపంచానికే ఆదర్శవంతమైన నేతగా అభివర్ణించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 తదితర పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత ప్రభుత్వాలు పని చేసి పేదల సంక్షేమానికి పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ



కార్యక్రమంలో శ్రీ వేమన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు సత్తి రామకృష్ణా రెడ్డి (గౌతమి), సత్తి సుబ్బిరెడ్డి, బోర కుమార్ రెడ్డి, దల్లి రామకృష్ణా రెడ్డి, పులగం సూర్యనారాయణ రెడ్డి, గుజ్జు వెంకటరెడ్డి, బాలాజీ కుమార్ రెడ్డి, సీరపు దివాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమణా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది నారాయణ, కల్యాణి పాల్గొని ఘన నివాళులర్పించారు.